సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

శుక్రవారం । 10 । మే । 2024



బటన్ నొక్కితే గిర్రున తిరగాలి: ఫ్యాన్ గుర్తు చూపుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ఆశీర్వదించండి
అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యను ఆశీర్వదించాలని కోరుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో వైఎస్సార్ సీపీ నేత ఉమా మహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం సభకు హాజరైన అశేష జనవాహినిలో ఒక భాగం



మేమున్నామన్నా: సీఎం సభలో వైఎస్సార్ సీపీ జెండాతో ఓ యువతి ఉత్సాహం

జయహో... జగన్

కళ్యాణదుర్గం/కళ్యాణదుర్గం రూరల్: సీఎం జగన్ పర్యటన సందర్భంగా గురువారం కళ్యాణదుర్గం 'జయహో జగన్' అంటూ నినదించింది.

- **ఉదయం 9 గంటలు:** జనం రాక ప్రారంభమైంది.
- **11 గంటలు:** సభాస్థలి ఏర్పాటు చేసిన కొల్లాపురమ్మ గుడి వద్ద జన సాగరం పోటెత్తింది.
- 'భళిరా భళిభళి భళిరా..' పాటకు యువత ఉత్సాహంగా నృత్యాలు చేశారు.
- **12.50 గంటలు:** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ బస్సు వద్దకు చేరుకుని ప్రసంగించారు.
- 'బ్రహ్మసముద్రం నుంచి బంధువులు, శెట్టూరు నుంచి స్నేహితులు, కంబదూరు నుంచి కంటిపాపలా కాపాడుతున్న హితులు, కుందుర్పి నుంచి కుటుంబ సభ్యులు, కళ్యాణదుర్గం నుంచి వచ్చిన నా ప్రాణ స్నేహితులు' అని రంగయ్య ప్రసంగం ప్రారంభించగానే.. సభా ప్రాంగణం 'జై తలారి రంగయ్య' అంటూ హోరెత్తింది.
- **1.06 గంటలు:** సీఎం వైఎస్ జగన్ హెలికాప్టర్ ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయ్యింది.
- **1.16 గంటలు:** హెలిప్యాడ్ వద్ద నుంచి బస్సులో సీఎం జగన్ సభాస్థలికి బయలుదేరారు.
- **1.46 గంటలు:** సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన బస్సుపైకి సీఎం జగన్ చేరుకున్నారు. 'కళ్యాణ దుర్గం సిద్ధమా' అంటూ సీఎం అనగానే సభాస్థలిలో ఉన్న వారితో పాటు మిద్దెలు, మేడలపై ఉన్న జనం 'మేము సిద్ధం... కళ్యాణదుర్గం సిద్ధం' అంటూ పెద్ద ఎత్తున నినదించారు.
- **1.50 గంటలు:** సీఎం వైఎస్ జగన్ ప్రసంగం ప్రారంభించారు.
- **2.50 గంటలు:** సభా స్థలం నుంచి హెలిప్యాడ్ వద్దకు బయలు దేరారు.
- **3 గంటలు:** హెలికాప్టర్‌లో రాజంపేట వెళ్లారు.
- జగన్ మాస్కులతో యువత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జైకొట్టిన జనదుర్గం

అడుగు..అడుగు కలిసింది. ఆత్మీయుడిని చూసేందుకు అభిమానం పరుగు తీసింది. ఉప్పెనలా మారి కళ్యాణదుర్గంలో పోటెత్తింది. జననేత జగన్‌ను చూడాలన్న సంకల్పం ముందు మండుటెండ దూదిపింజలా మారిపోయింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్ గురువారం కళ్యాణదుర్గంలో పర్యటించగా పార్టీ శ్రేణులు కదం తొక్కాయి. చంటిబిడ్డలతో మహిళలు, చేతికర్రతో వృద్ధులు.. జగన్ మాస్కులతో యువత తరలివచ్చింది. జగన్ సైన్యం తరంగంలా కదిలిరాగా పట్టణం జనసంద్రాన్ని తలపించింది.

- జగన్ పర్యటనతో 'దుర్గం'లో ప్రభం'జనం'
- రోడ్ షోలో హోరెత్తిన జగన్నినాదం
- మండుటెండను సైతం లెక్కచేయక కదం తొక్కిన అభిమానం

కళ్యాణదుర్గం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం కళ్యాణదుర్గంలో జనసునామీ కనిపించింది. హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన ప్రాంతంతో పాటు కొల్లాపురమ్మ గుడి వద్ద నుంచి వాల్మీకి సర్కిల్, శెట్టూరు రోడ్, కంబదూరు, ధర్మవరం రోడ్‌లు అభిమానులతో పోటెత్తాయి. వీధులన్నీ వైఎస్సార్‌సీపీ జెండాలమయం కాగా, కళ్యాణదుర్గం నూతన శోభను సంతరించుకుంది. సీఎం జగన్ మధ్యాహ్నం వస్తారని తెలిసినా ఉదయం 9 గంటల నుంచే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి జనం కళ్యాణదుర్గానికి చేరుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా జగన్ కోసం వేచి చూశారు. మధ్యాహ్నం 1.06 గంటలకు ఏపీ మోడల్ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సీఎం దిగగానే అప్పటికే అక్కడ వేచి చూస్తున్న జనసందోహం జై జగన్ అంటూ నినదించింది. అక్కడి నుంచి బస్సులో రోడ్డు మార్గాన వాల్మీకి సర్కిల్‌కు బయలుదేరిన జననేత జగన్‌కు వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం వాల్మీకి సర్కిల్ వద్దకు చేరుకున్న జగన్... మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి కొల్లాపురమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఇక సభా స్థలి సమీపంలోనూ చాలా మంది మిద్దెలు, మేడలు ఎక్కి తమ అభిమాన నేతకు నమస్కరించగా, జగన్ కూడా వారికి అభివాదం చేశారు. సీఎం వైఎస్ జగన్ బస్సుపైకి చేరుకోగానే ఆ ప్రాంతం ఒక్కసారిగా జగన్నినాదంతో మార్మోగింది. సీఎం జగన్ 'కళ్యాణదుర్గం సిద్ధమా' అంటూ ప్రసంగం ప్రారంభించగానే 'మేమంతా సిద్ధం' అంటూ ప్రజలు నినదించారు. 'మేమున్నాం జగనన్నా' అంటూ మద్దతు పలికారు. పట్టణంలోని వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి సీఎం జగన్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. సభలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, పార్టీ ఎన్నికల పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరి సాంబశివారెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేతలు మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, ఎల్‌ఎం మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన నేత



కరణం రాహుల్‌కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం జగన్..చిత్రంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి

కళ్యాణదుర్గం: జనసేన పార్టీ నాయకుడు కరణం రాహుల్ గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పర్యటనకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఆయనకు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కళ్యాణదుర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని రాహుల్‌కు సూచించారు. రాహుల్ 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. రాహుల్ చేరికతో కళ్యాణదుర్గంలో వైఎస్సార్ సీపీకి కొత్త ఊపు వచ్చినట్లయ్యింది.



మా అండ: జగన్ చిత్రపటాన్ని చూపుతున్న యువకుడు



ఆకాశమంత అభిమానం: మిద్దెలెక్కి జగన్ ప్రసంగం వింటున్న జనం



గగన వీధిలో జన జెండా: స్తంభంపై జెండా ఎగురవేస్తున్న యువత



ఉరిమే ఉత్సాహం: సీఎం సభలో జై జగన్ అంటూ నినదిస్తున్న మహిళలు

వెన్నుపోటు బాబును నమ్మకండి



రాష్ట్రంలో పేదవాడికి, పెత్తందారులకు యుద్ధం జరుగుతోంది. తన హయాంలో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు ఒక వైపు...సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువైన సీఎం వైఎస్ జగన్ మరోవైపు ఎన్నికల్లో నిలబడుతున్నారు. చంద్రబాబు అంటే వెంటనే గుర్తు వచ్చేది వెన్నుపోటు. విశ్వసనీయత అంటే గుర్తుకు వచ్చేది సీఎం వైఎస్ జగన్. వెన్నుపోటు బాబును నమ్మకండి. ఆయన గతంలోలాగే ఇప్పుడూ హామీలిస్తున్నారు. నమ్మితే నట్టేట మునిగినట్టే. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన వైఎస్ జగన్‌కు మద్దతు తెలపండి. కమీషన్లతో బతికే చంద్రబాబు కళ్యాణదుర్గంలో బడా కాంట్రాక్టర్‌ను దింపారు. అభివృద్ధి చేయాలనే తపనతో సీఎం జగనన్న ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగయ్యను, ఎంపీ అభ్యర్థిగా నన్ను నిలిపారు. ఆలోచించి ఓటు వేయండి. అభివృద్ధికి పట్టం కట్టండి. 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్యకు, ఎంపీ అభ్యర్థినైన నాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

– శంకర నారాయణ, వైఎస్సార్ సీపీ అనంతపురం ఎంపీ అభ్యర్థి

ఆదరించండి.. అభివృద్ధికి పాటుపడతా



పక్కనున్న కొల్లాపురమ్మ సాక్షిగా, కనిపిస్తున్న అక్కమాంబ, ఎదురుగా ఉన్న వాల్మీకి మహర్షి స్ఫూర్తిగా చెబుతున్నా. నా జీవితాంతం కళ్యాణదుర్గం అభివృద్ధికి పాటుపడతా. ఏ ఆడబిడ్డా బిందె తీసుకుని బయటకు వెళ్లకుండా.. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ కొళాయి ఏర్పాటు చేసి తాగునీరందిస్తా. సీఎం జగనన్న సహకారంతో కళ్యాణదుర్గంలోని 114 చెరువులకు నీరిచ్చేందుకు బీటీపీ వరకు కాలువలు తవ్వి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా. ఆగిపోయిన రాయదుర్గం- తుమకూరు రైల్వే పనుల కోసం ఎంపీగా రూ.250 కోట్లు తీసుకువచ్చా. ఈ ప్రాంత వాసులు త్వరలోనే కళ్యాణదుర్గం నుంచి బెంగళూరుకు రైలులో ప్రయాణించేలా చూస్తా. మనకోసం సీఎం జగనన్న 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాలు ఇచ్చారు. ఇప్పుడు సీఎం జగనన్న కోసం, మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు.. 13వ తేదీ పోలింగ్ రోజున రెండు సార్లు ఫ్యాను గుర్తుపై బటన్ నొక్కాలి.

– తలారి రంగయ్య, వైఎస్సార్ సీపీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి



ఆనంద తాండవం: జగన్ సభలో నృత్యాలు చేస్తున్న మహిళలు



నీరాజనం: సభాస్థలికి బస్సులో వస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలుకుతున్న జనం



అదిగదిగో జగనన్న: సీఎం జగన్‌ను చూసి చెయ్యెత్తి జైకొడుతూ మురిసిపోతున్న ప్రజలు



జనసాగరం: సభ ఏర్పాటు చేసిన కొల్లాపురమ్మ గుడివద్ద కిటకిటలాడుతున్న జనం

క్లుప్తంగా

మార్కెట్‌కు 1,270 క్వింటాళ్ల చింతపండు రాక



మార్కెట్‌కు వచ్చిన చింత పండు

హిందూపురం అర్బన్: స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు గురువారం 1,270 క్వింటాళ్ల చింత పండు వచ్చింది. ఈ–నామ్ పద్ధతిలో వేలం పాట నిర్వహించారు. కరిపులి రకం క్వింటా కనిష్ఠ ధర రూ.8,050తో అమ్ముడు పోగా గరిష్ఠంగా రూ.12,500 చొప్పున సగటు రూ.10,500 ధర పలికింది. ఫ్లవర్ రకం కనిష్ఠం రూ.4వేలు, గరిష్ఠం రూ.7 వేలు, సగటున రూ.5,800 చొప్పన అమ్ముడు పోయింది. బోటు రకం కనిష్ఠం రూ. 2600, గరిష్ఠం రూ.3వేలు, సగటున రూ.2,700 ధర పలికింది. ఈ మేరకు మార్కెట్ యార్డు కార్యదర్శి జి.చంద్రమౌళి తెలిపారు.

చీనీ టన్ను రూ. 34వేలు

అనంతపురం అగ్రికల్చర్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం చీనీ టన్ను రూ.34వేలతో అమ్ముడు పోయింది. రెండో రకం రూ.21 వేలు, మూడో రకం రూ.14 వేలు చొప్పున మొత్తం 712 టన్నుల విక్రయాలు సాగాయి. ఈ మేరకు మార్కెట్ యార్డు అధికారులు తెలిపారు.

వాహనం ఢీకొని జింక మృతి



మడకశిర రూరల్: మండలంలోని సి.రంగాపురం గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ జింక మృతి చెందింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకుని జింక కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం కళేబరాన్ని దహనం చేశారు.

పశువుల, చీనీ మార్కెట్‌కు విరామం

అనంతపురం అగ్రికల్చర్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 12, 13 (ఆది, సోమవారం) తేదీలలో అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువుల సంత, చీనీ కాయల విక్రయాలకు తాత్కాలిక విరామం ప్రకటించారు. ఈ మేరకు యార్డు సెక్రటరీ జయలక్ష్మి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులు, వ్యాపారస్తులు తమ సరుకు, పశువులను మార్కెట్‌కు తీసుకురావద్దని కోరారు. ఎన్నికలు ముగిసిన తర్వాత మార్కెట్ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.

హ్యాట్రిక్ దిశగా వైఎస్సార్‌సీపీ

- పేదలంతా వైఎస్ జగన్ వైపే

కదిరి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముచ్చటగా మూడోసారి కదిరిలో గెలవబోతోంది. ఇదే విషయాన్ని పలువురు విశ్లేషకులు నిర్ధారిస్తున్నారు. ఇక్కడ మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండడంతో, వీరిలోనూ అత్యధికులు సీఎం వైఎస్ జగన్‌కు మద్దతు తెలపడమే ఇందుకు కారణంగా పేర్కొంటున్నారు. ప్రతి నెలా పింఛన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు.

కాంగ్రెస్ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌కు...

ఆది నుంచి కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న కదిరి నియోజకవర్గం మారిన సమీకరణలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వశమైంది. 1995 నుంచి 2019 వరకూ 14 సార్లు ఎన్నికలు జరగగా 8 సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. ఆ తర్వాతి స్థానం టీడీపీ దక్కించుకోగా.. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ వైపు ప్రజలు చూస్తున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ స్థానాలకు గాను టీడీపీకి 12 స్థానాలు దక్కాయి. అప్పటి సైకిల్ జోరులోనూ కదిరి నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి బలంగా వీచింది. ఆ రోజుల్లో వైఎస్సార్‌సీపీ తరఫున అత్తార్ చాంద్‌బాషా గెలిచారు. 2019 ఎన్నికల్లో రెండో సారి వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేసింది. 30 వేల ఓట్ల మెజార్టీతో నాడు డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గెలుపొందారు. తాజాగా వైఎస్సార్‌సీపీ తరఫున ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన బి.ఎస్.మక్బూల్ అహమ్మద్ బరిలో నిలిచారు. టీడీపీ తరఫున పోటీ చేస్తున్న కందికుంట వెంకటప్రసాద్ ఇప్పటికే వరుసగా రెండు సార్లు ఓటమి పాలయ్యారు. ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ గెలుపు లాంఛనమే కావడంతో ఈ ఎన్నికల్లోనూ కందికుంటకు భంగపాటు తప్పదని తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న షానవాజ్‌కు డిపాజిట్ దక్కేది కూడా కష్టమేనని విశ్లేషకులు అంటున్నారు.



కదిరి నియోజకవర్గ మ్యాప్

నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు				
మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
తలుపుల	16,677	16,854	01	33,532
కదిరి రూరల్	13,448	13,811	02	27,261
కదిరి అర్బన్	39,241	41,710	02	80,953
గాండ్లపెంట	10,589	10,860	02	21,451
ఎన్‌పీ కుంట	12,282	12,270	--	24,552
నల్లచెరువు	12,261	12,756	--	25,017
తనకల్లు	20,152	20,501	01	40,654
మొత్తం	1,24,650	1,28,762	08	2,53,420

రిజర్వేషన్లను కాపాడుకుంటామంటున్న ముస్లింలు

కదిరి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల ఓట్లు దాదాపు 50 వేల వరకు ఉన్నాయి. ఇందులో అత్యధిక శాతం ఓటర్లు వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉన్నారు. మతతత్వ బీజేపీతో చంద్రబాబు పొత్తు పెట్టుకోవడం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ సారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇప్పటికే ముస్లింలకు అమలులో ఉన్న 4 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామంటూ కేంద్రంలోని ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ పార్టీ రాష్ట్ర శాఖ కూడా ఇదే విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో బలపరిచింది. దీంతో ముస్లింలంతా ఏకమయ్యారు. టీడీపీకి వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వరప్రసాదంగా ఉన్న 4 శాతం రిజర్వేషన్లను కాపాడుకుంటామని బాహాటంగానే వారు పేర్కొంటున్నారు. అలాగే నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు కూడా దాదాపు 40 వేల మంది ఉన్నారు. వీరిలో సింహభాగం ఓటర్లు జగన్‌కు జై కొడుతున్నారు. 8 వేల వరకు ఉన్న క్రిష్టియన్ మైనార్టీ ఓటర్లలోనూ 90 శాతం మంది వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎప్పటిలాగానే వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు అంటున్నారు. జగన్ పథకాల ద్వారా లబ్ధిపొందిన బీసీలు 'ఫ్యాను' గుర్తుకు ఓటు వేసేందుకు తామంతా సిద్ధమంటున్నారు.



బి.ఎస్.మక్బూల్ అహమ్మద్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

కదిరి అర్బన్‌లోనే భారీ మెజార్టీ!

కదిరి అర్బన్‌లో మొత్తం 80,953 ఓటర్లు ఉండగా ఇందులో 80 శాతం ఓట్లు పోల్ అయినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ అహమ్మద్‌కు 15 వేలకు పైగా మెజార్టీ రావచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. మొత్తం 36 వార్డులకు గాను 29 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు బలంగా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాతో పాటు మరి కొందరు టీడీపీ ముఖ్య నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడంతో మక్బూల్ అహమ్మద్ విజయం దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఎస్పీ

పుట్టపర్తి టౌన్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో గురువారం ఆయన తన పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుని మాట్లాడారు. ఆయనతో పాటు సైబర్ సెల్ సీఐ హేమంత్‌కుమార్, ఎస్‌బీ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పత్రికా ప్రకటనలపై అనుమతి తప్పని సరి

పుట్టపర్తి అర్బన్: ఈ నెల 12, 13 తేదీల్లో ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రకటనలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్‌బాబు పేర్కొన్నారు. పోలింగ్ రోజు, ముందు రోజు రాజకీయ పార్టీల తరఫున పత్రికల్లో ఇచ్చే ప్రకటనలకు రెండు రోజులు ముందుగా ఎంసీఎంసీ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్నారు. ఎంసీఎంసీ ధ్రువీకరణ లేని ప్రకటనలను తిరస్కరించాలని పత్రికా యాజమాన్యాలకు సూచించారు.

ఆలూడిలో దారుణం

- విద్యుత్ షాక్‌కు గురై కాంట్రాక్ట్ కార్మికుడి మృతి
- విద్యుత్ స్తంభం పైకెక్కి మరమ్మతు చేస్తుండగా ఘటన



స్తంభంపై వేలాడుతున్న శ్రీనివాస్ మృతదేహం



శ్రీనివాస్ భార్య ఉమాదేవితో మాట్లాడుతున్న సీఐ రాజుకుమార్

అగళి: మండలంలోని ఆలూడి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. తీసుకున్న ఎల్‌సీని పునరుద్ధరించడంతో విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తున్న ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి షాక్‌కు గురై తీగలపైనే ప్రాణాలు కోల్పోయాడు. వివరాలు... ఆలూడి పంచాయతీ లైన్‌మన్ మంజునాథ్ వద్ద దాదాపు నాలుగేళ్లుగా తాత్కాలిక ఉద్యోగిగా కంబదపల్లికి చెందిన పెట్టిగప్ప కుమారుడు శ్రీనివాస్ (49) పని చేస్తున్నాడు. గురువారం ఉదయం 8.40 గంటలకు రైతులు ఉగ్రప్ప, రఘు పొలాల్లో 11 కేవీ లైన్ ఎగ్జిట్ ఫ్యూజ్ వేసేందుకు లైన్‌మెన్ మంజునాథ్ ఆదేశాలతో శ్రీనివాస్ స్తంభం ఎక్కాడు. అదే సమయంలో విద్యుత్ ప్రసారం కావడంతో షాక్ గురై మృతి చెందాడు.

ఉద్యోగుల నిర్లక్ష్యమే కారణమా?

ట్రాన్స్‌కో ఉద్యోగుల నిర్లక్ష్యమే శ్రీనివాస్ మృతికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి ఆలూడిలోని వ్యవసాయ పొలాలకు మధూడి ఫీడర్ లైన్ ఉండేది. అయితే లోడు ఎక్కువగా ఉండడంతో విద్యుత్ సరఫరాలు అంతరాయం తలెత్తకుండా అధికారులు దానిని పి.బ్యాడిగెర ఫీడర్‌కు అనుసంధానం చేశారు. గురువారం ఉదయం తనకు ఎల్‌సీ కావాలని విషయాన్ని నేరుగా సబ్‌స్టేషన్ ఆపరేటర్‌తో కాకుండా అదే ఫీడర్‌కు చెందిన లైన్‌మెన్ ఈరేగౌడ్‌కు ఫోన్ చేసి మంజునాథ్ అడిగారు. దీంతో తాను ఇదివరకే ఎల్‌సీ తీసుకుని మరమ్మతులు చేస్తున్నానని, సబ్ స్టేషన్‌లోని మూడు జంపర్లను తొలగించారని తెలిపాడు. దీంతో మంజునాథ్ సూచన మేరకు శ్రీనివాస్ విద్యుత్ స్తంభం పైకి ఎక్కి ఎగ్జిట్ ఫ్యూజ్‌లు వేసేందుకు సిద్ధమయ్యాడు. కాసేపటికి ఈరేగౌడ తన పనిపూర్తికాగానే మంజునాథ్ ఎల్‌సీ కోరిన విషయం మరిచిపోయి షిఫ్ట్ ఆపరేటర్‌కు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని చెప్పాడు. దీంతో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో స్తంభంపై ఉన్న శ్రీనివాస్ షాక్ గురై తీగలపైనే పడి ప్రాణాలు కోల్పోయాడు. ఘటనకు సంబంధించి ఏఈ చాంద్‌బాషా మాట్లాడుతూ... లైన్‌మన్‌లు తప్పిదమే శ్రీనివాస్ మృతికి కారణమని, ఘటనపై విచారణ చేపడతామని పేర్కొన్నారు.

ఫోన్లకు స్పందించని ఏఈ..

వాస్తవానికి ట్రాన్స్‌కో ఏఈకి ముందస్తుగా తెలిపి ఆయన అనుమతితో ఎల్‌సీ తీసుకోవాల్సి ఉంది. అయితే ఏఈ చాంద్‌బాషా తన కింది స్థాయి ఉద్యోగుల ఫోన్‌లకు స్పందించడనే ఫిర్యాదులు చాలా ఉన్నాయి. దీంతో చాలా మంది లైన్‌మన్‌లు ఆయనతో సంప్రదించకుండానే షిఫ్ట్ ఆపరేటర్‌తో మాట్లాడి ఎల్‌సీ తీసుకుని పనులు చక్కబెట్టి వినియోగదారుల ఇబ్బందులు దూరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం తాను ఫోన్ చేస్తే ఏఈ స్పందించడనే కారణంతో పి.బ్యాడిగెర ఫీడర్ లైన్‌మెన్ ద్వారా మంజునాథ్ ఎల్‌సీ తీసుకున్నట్లు సమాచారం. అయితే మంజునాథ్ ఎల్‌సీ అడిగిన విషయం మరిచిపోయి తన పని పూర్తికాగానే ఈరేగౌడ విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని షిఫ్ట్ ఆపరేటర్‌కు సూచించి శ్రీనివాస్ మృతికి కారణమైనట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. తన కింది స్థాయి ఉద్యోగుల ఫోన్ కాల్స్‌కు వెంటనే స్పందించే నైజం ఏఈకి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యమే శ్రీనివాస్ మృతికి కారణమంటూ బంధువులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సీఐ రాజ్‌కుమార్ అక్కడకు చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. శ్రీనివాస్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు విద్యుత్ శాఖలోని నలుగురు ఉద్యోగులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, శ్రీనివాస్ మృతి ఘటన తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు ఘటనాస్థలానికి చేరుకుని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

85 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి



సమీక్షలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి

పుట్టపర్తి అర్బన్: ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 85 శాతం మందికి ఓటరు స్లిప్పులు అందజేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి అరుణ్‌బాబు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 14,06,204 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో 85 శాతం మందికి ఓటరు స్లిప్పులు అందజేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో 80 శాతం వెబ్ క్యాస్టింగ్ విధానం అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీఓలు, ఏపీఓలకు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ... 0 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు కేంద్ర బలగాలను కేటాయించినట్లు వివరించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికోద్యోగుల సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. వీరిని క్యూ లైన్ మేనేజ్‌మెంట్‌కు కేటాయిస్తున్నట్లు తెలిపారు. డీఆర్‌ఓ కొండయ్య, పలువురు నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరలేదని సేద్యం పరికరాలకు నిప్పు



కాలి బూడిదైన స్ప్రింక్లర్ పైపులను చూపుతున్న రైతు గోపాల్

రామగిరి: పార్టీలోకి చేరలేదన్న అక్కసుతో ఓ రైతుకు చెందిన సేద్యం పరికరాలకు టీడీపీ నేతలు నిప్పు పెట్టారు. బాధిత రైతు తెలిపిన మేరకు... రామగిరి మండలం పెద్దకొండాపురం గ్రామానికి చెందిన రైతు గొల్ల గోపాల్ తనకున్న పొలంలో బోరుబావులకింద వరి, టమాట, వేరుశనగ పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల పంట సాగు ముగియడంతో వంద స్ప్రింక్లర్ పైపులను చెట్ల నీడన చేర్చాడు. బుధవారం రాత్రి దుండగులు నిప్పు పెట్టడంతో పైపులు, పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. గురువారం ఉదయం పొలానికి వెళ్లినప్పుడు విషయాన్ని గుర్తించిన రైతు రూ.లక్ష మేర నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. కొన్ని రోజులుగా మాజీ మంత్రి పరిటాల సునీత వర్గీయులు తనను పలుమార్లు కలసి టీడీపీలోకి రావాలంటూ ఆహ్వానించారని, తాను ససేమిరా అనడంతో ఈ దారుణానికి ఒడిగట్టారంటూ ఆరోపించారు.


కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న కర్ణాటక మద్యాన్ని చూపుతున్న సెబ్ అధికారులు

చెన్నేకొత్తపల్లి: స్థానిక సెబ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు మండలాల్లో సెబ్ సిబ్బంది చేపట్టిన రూట్ వాచ్‌లో పెద్ద ఎత్తున కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ లలితాదేవి, ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. వివరాలను వారు వెల్లడించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి నాగభూషణం, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకూ వివిధ గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల, ముష్టికోవెల, రామగిరి మండలం అచ్చంపల్లి క్రాస్ వద్ద కర్ణాటక నుంచి అక్రమంగా మద్యాన్ని తీసుకువస్తున్న ఇద్దరు పట్టుబడ్డారు. న్యామద్దెలకు చెందిన నాగేపల్లి నగేష్ నుంచి 7 బాక్సుల్లో 672 టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకుని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. అలాగే మేడాపురం గ్రామానికి చెందిన సలకంచెరువు ఉమేష్ నుంచి 12 బాక్సుల్లో 1,152 టెట్రా ప్యాకెట్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని, స్కూటర్‌ను సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సెబ్ అధికారులు వెల్లడించారు.

నగదు పట్టివేత



స్వాధీనం చేసుకున్న నగదు చూపుతున్న పోలీసులు

అమరాపురం: మండలంలోని మద్దనకుంట చెక్‌పోస్టు వద్ద గురువారం సాయంకాలం పెద్ద మొత్తంలో నగదు పట్టుబడింది. ఎస్ఐ జనార్ధననాయుడు, ఎఫ్ఎస్‌టీ బృందం వాహన తనిఖీలు చేపట్టిన సమయంలో కర్ణాటకలోని పావగడ తాలూకా మరిదాసనహళ్లికి చెందిన మంజునాథ తన కారులో రూ.38 లక్షలు తరలిస్తూ పట్టుబడ్డాడు. ఎలాంటి రసీదులు చూపకపోవడంతో నగదును సీజ్ చేశారు. తుమకూరు నుంచి ఆంధ్ర సరిహద్దు మీదుగా మరిదాసనహళ్లికి వెళుతూ మద్దనకుంట చెక్‌పోస్టులో పట్టుబడినట్లు తెలిపారు.

సీఎం జగన్‌కు ఘన స్వాగతం



సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం: ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కళ్యాణదుర్గానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, ఎన్నికల పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఎంఎల్‌సీ మంగమ్మ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్‌ఎం మోహన్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.



ఎమ్మెల్సీ మంగమ్మను ఆత్మీయంగా పలకరిస్తున్న సీఎం జగన్



అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మతో....



ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరా...



పార్టీ పరిశీలకులు ప్రసాద్‌రెడ్డిని పలకరిస్తున్న సీఎం..చిత్రంలో ఎల్‌ఎం మోహన్‌రెడ్డి

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ మంజువాణి

హిందూపురం టౌన్: పవిత్ర హజ్ యాత్రకు సిద్ధమైన ముస్లింలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ గురువారం చేపట్టారు. స్థానిక జిల్లాస్పత్రిలో చేపట్టిన ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ... హజ్ యాత్రలో విశ్వమానవాళి క్షేమం కోసం ప్రార్థనలు చేయాలని యాత్రికులను కోరారు. ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. అనంతరం హిందూపురం, ధర్మవరం, కదిరి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 169 మందికి వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న, ఆర్ఎంఓ రుక్మిణమ్మ, పీపీ యూనిట్ వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఆనంద్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

మడకశిర రూరల్: చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మంజువాణి ఆదేశించారు. మడకశిర మండలం కల్లుమర్రిలోని పీహెచ్‌సీని గురువారం ఆమె తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. గ్రామాల్లో పర్యటించి వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్స నిర్వహించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఎండలో బయటకు రాకుండా చైతన్య పరచాలన్నారు. 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రథమ చికిత్సలకు సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం నాడు–నేడు కార్యక్రమం ద్వారా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన పీహెచ్‌సీని పరిశీలించారు.

మద్యం తరలిస్తున్న టీడీపీ నేత అరెస్ట్

గుంతకల్లు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మద్యం తరలిస్తూ ఓ టీడీపీ నేత సెబ్ పోలీసులకు పట్టుబడ్డాడు. గుంతకల్లు మండలం నెలగొండ గ్రామానికి చెందిన టీడీపీ నేత సింగాడి శ్రీనివాసులు గురువారం ఉదయం గుంతకల్లు నుంచి దాదాపు 50 మద్యం బాటిళ్ల తీసుకుని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు. బస్టాండ్ సమీపంలోకి చేరుకోగానే శ్రీనివాసులు కదలికలపై అనుమానం వచ్చిన సెబ్ పోలీసులు తనిఖీ చేశారు. అతని వద్ద ఓ బ్యాగులో 35 బాటిళ్లు, మరో బ్యాగులో 15 మద్యం బాటిళ్లను గుర్తించి, అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సెబ్ ఎస్ఐ జఫుల్లా తెలిపారు. ఇది ఇలా ఉండగా టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం గురువారం సాయంత్రం గుంతకల్లులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి నెలగొండ నుంచి జనసమీకరణ చేసేందుకు మద్యం కొనుగోలు చేసి తరలిస్తున్నట్లుగా తెలిసింది.

క్లుప్తంగా

పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, జవాన్లు

సోమందేపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రశాంతంగా పోలింగ్ జరగడానికి ప్రతి ఒక్కరూ సహరరించాలని సీఐ యుగంధర్ కోరారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మండ్లి, బ్రహ్మసముద్రం, జూలకుంట గ్రామాల్లో గురువారం సాయంత్రం పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్ఐ విజయ్‌కుమార్, బీఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఓడీచెరువు: జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు టీడీపీ నేతలు ప్రకటించారు. మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన టీడీపీ నేతలు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో చౌడేపల్లికి చెందిన జయచంద్రారెడ్డి, ఉగ్గిరెడ్డిపల్లికి చెందిన జగన్నాథరెడ్డి, డబురువారిపల్లి మాజీ సర్పంచు బాలిరెడ్డి, జయరెడ్డి, శ్రీనివాసులు, నాగభూషణ, గంగరాజు, రమణమ్మ, చిన్న వెంకట్రాముడు, మల్లికార్జున, రవీంద్రారెడ్డి, పద్మారెడ్డి, తిరుపతయ్య, హరిష్, రమాదేవి, జయరాములు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్ల వాహనం బోల్తా



సోమందేపల్లి: మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో కోడిగుడ్లతో వెళ్తున్న క్యాంటర్ అదుపుతప్పి పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కోడిగుడ్ల లోడ్‌తో వెళుతున్న క్యాంటర్ వాహనం అనంతపురం వైపు నుంచి బెంగళూరు వెళ్తోంది. పాపిరెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనం అదుపుతప్పింది. వాహనం బోల్తా పడటంతో కోడిగుడ్లు ధ్వంసమయ్యాయి. డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

కొండంత అభివృద్ధి

> పెనుకొండ ఒకప్పుడు ఫ్యాక్షన్ కోట. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే పెనుకొండ అంటే వణుకు పుట్టించిన రోజులను ప్రజలు ఇంకా మరువలేదు. ఫ్యాక్షన్ నీడన తుపాకులు, బాంబులు, కత్తులు, వేటకొడవళ్లు వీరవిహారం చేశాయి. ఏళ్ల పాటు టీడీపీ ఎమ్మెల్యేలు ఇక్కడి నుంచి పాలన సాగించినా ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పెనుకొండ రూపురేఖలు మారాయి. సంక్షేమం, అభివృద్ధి పెద్ద ఎత్తున జరగడంపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- రూ. 55 కోట్లతో రోడ్ల నిర్మాణాల పూర్తి
- డ్రైనేజీల నిర్మాణానికి రూ.36 లక్షల ఖర్చు
- కొండ రోడ్డు నిర్మాణంతో పర్యాటక శోభ
- పట్టణ రూపురేఖలు మారడంపై ప్రజల హర్షం



పెనుకొండ పట్టణంలో రూపుదిద్దుకున్న డబుల్‌లేన్ రోడ్డు



నాడు నేడుతో నూతన శోభను సంతరించుకున్న దర్గాపేటలోని ప్రభుత్వ పాఠశాల

పెనుకొండ: ఏళ్ల పాటు అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన పెనుకొండ నేడు అభివృద్ధి బాట పట్టింది. రోడ్లు, డ్రైనేజీలు, సచివాలయాలు, హెల్త్ క్లీనిక్‌లు ఇలా అన్నీ అందుబాటులోకి రావడంతో సరికొత్త శోభను సంతరించుకుంది.

నూతన రోడ్లతో శోభ

పెనుకొండ పట్టణంలోని అధ్వానంగా ఉన్న రోడ్డుతో పట్టణ వాసులు నిత్యం నరకం అనుభవించేవారు. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, మహిళలు నానా అవస్థలు పడేవారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక చొరవతో రోడ్ల విస్తరణకు రూ.20 కోట్లు మంజూరు చేశారు. దీంతో పట్టణంలో డబుల్ రోడ్డు నిర్మాణంతో పెనుకొండ రూపురేఖలు మారిపోయాయి. మరోవైపు పెనుకొండ పట్టణంలోని ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి షీఫారం వైపుకు వెళ్ళే దారి అత్యంత ప్రమాదకరమైంది. ఈ రోడ్డుపై ఎందరో వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. దీనికి కూడా రూ. 20 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్ రోడ్డు సుందరంగా తయారు చేయించారు.



జగనన్న కాలనీలో అందంగా నిర్మించుకున్న ఇళ్లు

రూ.14 కోట్లతో కొండ రోడ్డు పనులు పూర్తి

పెనుకొండ కొండ రోడ్డు పనులు రూ. 14 కోట్లతో సాగుతుండగా మధ్యలోనే ఆగిపోయాయి. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కొండ రోడ్డు నిర్మాణం పూర్తి చేసింది. దీంతో నేడు ఎక్కడెక్కడి నుంచో కొండపైకి పర్యాటకులు క్యూ కడుతున్నారు. రోడ్డు పూర్తవడంతో కొండపై ఇస్కాన్ సంస్థ రూ. 100 కోట్లతో చేపట్టే లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమయ్యింది. త్వరలోనే పనులు పూర్తిస్థాయిలో జరగనున్నాయి. ఇందుకోసం బేస్ క్యాంప్‌కు 99 ఎకరాల స్థలం కేటాయించడం ఈ ప్రాంత అభివృద్ధికి గీటురాయిగా మారనుంది.

శరవేగంతో ఇళ్ల నిర్మాణం...

పెనుకొండ పట్టణంలో 1050 మందికి జగనన్న ఇళ్లు మంజూరయ్యాయి. ప్రభుత్వ వాటాగా రూ.1.80 లక్షలు మంజూరు చేయడంతో బోయపేట సమీపంలో 1050 అక్కచెల్లెమ్మలు ఇళ్లు వేగంగా నిర్మించుకుంటున్నారు. ఇప్పటికే కొందరి ఇళ్లు పూర్తయ్యాయి. ఏకంగా ఓ గ్రామమే ప్రత్యేకంగా ఏర్పాటైందంటే అది జగనన్న చలువేనని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో తప్పనున్న కష్టాలు

అనంతపురం – పెనుకొండ రహదారిపై ఉన్న రైల్వేగేటు వద్ద వాహనదారులు, ప్రయాణికులు కష్టాలు చెప్పేవికావు. అటుగా వెళ్లాలంటేనే నరకయాతన అనుభవించేవాళ్లు. అలాంటిది సమస్యను పరిష్కరించేదిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అడుగులేసింది. రూ.46 కోట్లతో బ్రిడ్జిని మంజూరు చేయించారు. ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా తుదిదశకు చేరుకున్నాయి. దీంతో పట్టణ వాసులతో పాటు ప్రయాణికులు ఇక్కట్లు తొలగనున్నాయి.

పెనుకొండ అభివృద్ధి ఇలా...

పెనుకొండ నగర పంచాయతీ జనాభా	: 40 వేలు
కుటుంబాల సంఖ్య	: 15 వేలు
సచివాలయాల సంఖ్య	: 7
అర్బన్ హెల్త్ క్లీనిక్‌లు	: 2
రైతు భరోసా కేంద్రాలు	: 3
రోడ్ల అభివృద్ధికి ఖర్చు చేసింది	: రూ.55 కోట్లు
డ్రైనేజీల అభివృద్ధికి వెచ్చించింది	: రూ.36 లక్షలు
బాబయ్య దర్గా దారిలో లైటింగ్ ఖర్చు	: రూ. 5 లక్షలు
నాడు–నేడుతో అభివృద్ధి చెందిన పాఠశాలలు	: 15
మెడికల్ కాలేజీ నిర్మాణానికి మంజూరైంది	: రూ.475 కోట్లు

జగనన్న చలువతోనే ఇంటి నిర్మాణం



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చలువతో పెనుకొండ పట్టణంలో జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకున్నాము. గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చాము. ఫలితం లేకపోయింది. అయితే జగనన్న ముఖ్యమంత్రి అయిన అనంతరం ఎలాంటి సిఫార్సు లేకుండానే ఇల్లు వచ్చింది. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాము.

– నరసింహప్ప, లక్ష్మమ్మ, పెనుకొండ

ఇప్పుడు ఏ ఇబ్బందీ లేదు



గతంలో పెనుకొండ పట్టణంలోని రోడ్లపై ప్రయాణించాలంటేనే నరకప్రాయంగా ఉండేది. ఎన్నోసార్లు ఇక్కడ ప్రమాదాలు జరగడం కూడా కళ్లారా చూశాను. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణంలో డబుల్ లైన్ రోడ్డు వేయడంతో మా ఇబ్బందులు తప్పాయి. ఇప్పుడు ఏ ఇబ్బంది లేకుండా మా పనులు చేసుకుంటున్నాం.

– రామాంజినమ్మ, పెనుకొండ

జగనన్న దేవుడిలా ఆదుకున్నారు



ఇల్లు లేని మాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేవుడిలా ఆదుకున్నాడు. గతంలో ఇంటి స్థలం కోసం ఎన్నో అర్జీలు ఇచ్చిము. ఫలితం లేకుండా పోయింది. నేడు కాళ్లు పట్టుకోకుండానే ఇల్లు మంజూరైంది. ఇంటిలో సంతోషంగా జీవిస్తున్నాము. పెద్దన్నగా జగనన్న మాకు తోడు నిలిచాడు.

– జగనన్న, వైఎస్సార్ కాలనీ, పెనుకొండ

జోరుగా పెనుకొండ అభివృద్ధి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పట్టణంలో డబుల్ రోడ్ల విస్తరణ, కొండ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇస్కాన్ ప్రాజెక్టుకు 99 ఎకరాల భూమి కేటాయించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. జగనన్న కాలనీలు వేగంగా నిర్మాణంలో ఉన్నాయి. మొత్తానికి పట్టణ రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే.

– ఉమర్‌ఫారూక్‌ఖాన్, నగర పంచాయితీ చైర్మన్, పెనుకొండ

'సూపర్ సిక్స్'తో చంద్రబాబు మోసం



చెరువువాండ్లపల్లిలో ఓటు అడుగుతున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: ఆచరణ సాధ్యం కాని సూపర్స్ పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ఆరోపించారు. నల్లమాడ పంచాయతీలోని చెరువువాండ్లపల్లి, సీ.కొత్తపల్లిలో గురువారం ఆమె ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని, ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. తన భర్త శ్రీధర్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలోని 193 చెరువులను కృష్ణా జలాలతో నింపి తీరుతామన్నారు. వైఎస్సార్ సీపీ యువ నాయకులు టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి, ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ పొరకల రామాంజినేయులు, యూత్ విభాగం మండల అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, శంకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గొర్ల వీరాంజి, ఏ.ఓబులేసు, తిరుపాలు, సెంట్రింగ్ అంజి, కుమార్, మల్లి, సోము పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి నిమ్మల ప్రధాన అనుచరుడు



నంజప్పకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

గోరంట్ల: హిందూపురం మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ప్రధాన అనుచరుడు మండల పరిధిలోని గుంటిపల్లికి చెందిన బీదిరెడ్డి గారి నంజప్ప గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వానవోలు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నంజప్ప మాట్లాడుతూ టీడీపీలో ఆవిర్భావం నుంచి ఉన్నా ఎలాంటి ప్రాధాన్యం దక్కలేదన్నారు. అందుకే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వానవోలు సహకార సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ బూలేట్‌బాబు, ఎంపీటీసీ సభ్యుడు రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



గజమాలతో శాంతమ్మ, ఉషశ్రీచరణ్‌ను సత్కరిస్తున్న దృశ్యం



రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు

- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, ఉషశ్రీచరణ్

గోరంట్ల: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం బాటలు వేయాలని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి , వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన గోరంట్లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృదిధ్ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి నిరుపేదకూ లబ్ధి చేకూర్చారన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత జగనన్నదే అని కొనియాడారు. చంద్రబాబు మరోసారి తప్పుడు హామీలతో ముందుకొస్తున్నాడని, ఆయన మాటలను ఎవరూ నమ్మొద్దని సూచించారు. 2014 ఎన్నికలకు ముందు ఆచరణకు సాధ్యం కాని 600కు పైగా హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అందిస్తుంటే ఓర్వలేని చంద్రబాబు, పచ్చమీడియ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ బీసీలపై కపట ప్రేమ చూపి వారి ఓట్లతో గద్దెనెక్కింది తప్పా వారికి చేసింది ఏమీ లేదన్నారు. అట్టగు వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీనేనన్నారు. గోరంట్ల పట్టణంలో చిత్రావతి నదిపై వంతెన నిర్మాణం, రోడ్లు వెడల్పు చేసి తీరతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలంలో పార్టీ ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



సభకు హాజరైన జనం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కొత్తచెరువులో బహిరంగ సభ, రోడ్ షో
- జనంతో పోటెత్తిన కొత్తచెరువు

పుట్టపర్తి అర్బన్: జ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కొత్తచెరువులో భారీ రోడ్ షో, బహిరంగ సభ జరిగింది. బహిరంగ సభకు మండలం నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుట్టపు చూపుగా హిందూపురానికి వచ్చే బాలకృష్ణ తాను గెలిస్తే హిందూపురాన్ని జిల్లా చేస్తానని చెబుతున్నాడని, దీన్ని ఖండించలేని దద్దమ్మ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఇదే జరిగితే కొత్తచెరువు నెహ్రూ కూడలిలోనే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎన్ని చెరువులు ఉన్నాయో తెలియని అనంతపురం కోడలు సింధూర తన స్క్రిప్టు ను కాపీ కొట్టి మాట్లాడుతోందన్నారు. ఐదేళ్ల క్రితం సీఎం వైఎస్ జగన్‌ను ఒప్పించి 193 చెరువులను నీళ్లు తెచ్చి నియోజక వర్గంలో 3 టీఎంసీల కృష్ణా జలాలు పారిస్తానన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఇక పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి జాతీయ రహదారులు ఏర్పాటు చేస్తున్నామని, ఇవి పూర్తయిన వెంటనే పరిశ్రమలు నియోజక వర్గానికి వస్తాయన్నారు.

గతంలోనే చేతులెత్తేసిన చంద్రబాబు

గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలకే దిక్కు లేక చేతులెత్తేసి రాష్ట్ర ప్రజలను తీవ్రంగా వంచించారని, నాటి అప్పులే ఇప్పటికీ రాష్ట్రాన్ని వెంటాడుతున్నాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ధ్వజమెత్తారు. చంద్రబాబును జనం ఛీ కొట్టి ఇంట్లో కూర్చోబెట్టినా ఏ మొహం పెట్టుకొని ఆంధ్రాకు వస్తున్నారో చెప్పాలన్నారు. డ్వాక్రా, పంట రుణమాఫీ, బంగారు రుణాలు మాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరోద్యోగ భృతి ఇవ్వకుండానే తెలంగాణకు పారిపోయిన చవటలు మళ్లీ హామీలు ఇస్తూ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చిత్రావతిలో ఇసుకంతా తోడేసి నిర్మించిన చిన్న చెక్ డ్యాం చీలికలు వచ్చేలా చేసిన చేతగాని పల్లె గిమ్మిక్కులను ఎవరూ నమ్మరన్నారు. ప్రజలంతా ఈనెల 13న ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు ఓటు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ మహాలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ గెలిస్తే కొత్తచెరువును ఓ దొంగ చేతికిస్తారని ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో సింగర్ నిర్మలా రాథోడ్ తన పాటలు, మాటలతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో జోష్ నింపారు. యువత చిందులు వేస్తూ ఈలలతో హోరెత్తించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కొత్తచెరువు, పుట్టపర్తి ఎంపీపీలు గాయత్రి రెడ్డెప్పరెడ్డి, ఏవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్ రెడ్డి, సర్పంచ్ రాధా నాగరాజు, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, వైస్ సర్పంచ్ యుగంధర్, జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, డీఎస్పీ వేణుగోపాల్, నాయకులు పాదయాత్ర వాల్మీకి శంకర్, డుంగావత్ రమేష్‌నాయక్, వెంకటరాముడు, షాన్‌షేట్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



మునిమడుగులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



జూలకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



బిందూనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పెనుకొండ రూరల్: మండలంలోని మునిమడుగు, దుద్దేబండ, శెట్టిపల్లి, గోనిపేట, అడదాకులపల్లి, గుట్టూరు, నాగలూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాయి. సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీ , ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, ఉషశ్రీచరణ్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని ప్రజలకు విన్నవించారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ చంద్రకళ, మునిమడుగు సర్పంచ్ అశ్వర్థనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ నాగలూరు బాబు, నాయకులు వెంకటరామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సుధాకర్ నాయక్, చంద్రానాయక్, శ్యామూనాయక్, నారాయణస్వామి, తదితరలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలతో పాటు అబివృద్ధి సాధ్యమవుతుందని జూలకుంట సర్పంచ్ సోమశేఖర్ తెలిపారు. గురువారం సాయంత్రం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. టీడీపీ మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామాంజినమ్మ, సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి: ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు దూసుకుపోతున్నాయి. వివిధ గ్రామాల్లో గురువారం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేశారు. వైఎస్సార్‌షీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఉషశ్రీచరణ్, బోయ శాంతమ్మ గెలుపు కోసం ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి



మంగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ భాస్కర్‌నాయక్ తదితరులు

పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని మంగాపురంలో నమూనా బ్యాలెట్‌తో కౌన్సిలర్ భాస్కర్‌నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పూజిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటా తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నమూనా బ్యాలెట్ ద్వారా ఓటర్లుకు అవగాహన కల్పించారు. అలాగే నాయకులు బోయబాబు, చండానాయక్ తదితరులు శ్రీరాములయ్య కాలనీలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరిస్తే సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు.